సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 28, జూలై 2024 పేజీలు - 8


# క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంసిసి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో వం దల సంఖ్యలో యువకులు క్రీడా ప్రాంగణం లేక ఆటు క్రీడల కు దూరమై మత్తు పదార్థాలు అయినా గంజాయి, లిక్కరుకు అలవాటై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మండల కేంద్రంలో క్రీడ ప్రాంగణం ఉన్నట్లయితే క్రికెట్, వాలీబాల్, కోకో, అలాగే పోలీస్, ఆర్మీ ఈవెంట్లకు రన్నింగ్ ప్రాక్టీస్ చేసుకునే విధంగా అవసరమవుతుందని ,తక్షణమే మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణానికి మంజూరు చేయాలని వారు కలెక్టర్ నారాయణరెడ్డిని కోరారు. ఆయన అందుకు సానుకూలంగా స్పందించి ప్రభు త్వ స్థలం ఉంటే సర్వే జరిపించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ యూత్ సభ్యులు మోర వెంకటరమణ, గోవిందు ప్రసాద్, గోవిందు శివ, గజ్జ అభినవ్, ఎండి.ఫయాజ్, పాల్వాయి. కార్తీక్, ఎల్లంకి రాజు, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

# మునగాల ఎస్ఐగా ప్రవీణ్ కుమార్



మునగాల,మేజర్‌న్యూస్:మునగాల ఎస్ఐగా ప్రవీణ్ కుమార శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉద్యోగ భాధ్యతలు చేపట్టారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండలం లో శాంతి భధ్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు.ఫ్రెండ్లీ పోలీస విధనాన్ని కొనసాగిస్తూ ప్రశాతం వాతావరణం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.కాగా స్థానిక సిబ్బంది నూతన ఎస్ఐ కు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

### క్షణికావేశంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన

# మహిళను కాపాడిన నల్గొండ జిల్లా పోలీస్

## సకాలంలో స్పందించి మహిళా ప్రాణాలను కాపాడిన అధికారుల, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగోతు తండాకి చెందిన నందు-శ్రీనివాసులు భార్యభర్తల మధ్య జరిగిన చిన్న గొడవకు మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే గమనించిన భర్త తన మోటార్ సైకిల్‌పై ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో కొత్తబావి గేటు వద్ద కొండమల్లేపల్లి ఎస్ఐ రామూర్తి సిబ్బంది మజీద్, రాము, ప్రవీణ్, మల్లిఖార్జున్‌లు వాహనాలను తనిఖీ చేస్తున్న వారికి జరిగిన విషయం చెప్పగా వెంటనే సమయస్ఫూర్తితో స్పందించి బాధితురాలిని పోలీస్ వాహనంలో దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం మహిళా పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటే వారి మీద ఆధారపడి ఉన్న పిల్లలు వారి కుటుంబ సభ్యులు పరిస్థితులు ఆగం అవుతాయని, జీవితంలో కష్ట సుఖాలు సాధారణం అని వాటిని అధిగమించి నిలబడి జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా సకాలంలో స్పందించి మహిళా ప్రాణాలు కాపాడిన కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి, సిబ్బంది మజీద్, రాము, ప్రవీణ్, మల్లిఖార్జున్‌లును ఎస్పీ తన కార్యాలయంలో అభినందించారు.

# గుంపుల తిరుమలగిరిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### జెడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ

### అకట్టుకున్న ఏకల్యవ్య నాటకం

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గుంపుల తిరుమలగిరిలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్ అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. గుంపుల తిరుమలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయురాలు కార్యాలయంలో హాజరు పట్టికను పరిశీలించారు. మందస్తు అనుమతిలేకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల గురించి కలెక్టర్ జిల్వా విద్యాశాఖ అధికారిని ఆరా తీశారు. అనంతరం పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ వివరాలను ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజని అడిగి తెలుసుకున్నారు. ఈ సదర్భంగా కలెక్టర్ విద్యార్థులతో తెలుగు పుస్తకంని చదివిపించారు. అదేవిధంగా 4వ తరగతిలో శ్రీదేవి టీచర్ బోధిస్తున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్‌పై పలు ప్రశ్నలను విద్యార్థులను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు ఆంగ్లంలో ఏకలవ్య డ్రామాను కలెక్టర్‌కి చేసి చూపించారు. అదే డ్రామాను తెలుగులో చేయాలని కోరగా విద్యార్థులు తెలుగులో కూడా చేసి చూపించారు. పాఠశాల నిర్వహణపై ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజను కలెక్టర్ అభినందించారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చిన్నపిల్లలతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ, ఉపాద్యాయులు వెంకన్న, లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ మహేష్ అంతిమయాత్ర

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పోలీసు వారి సహకారంతో హాలియాలోని మిర్యాలగూడ రోడ్డు నుండి ప్రారంభమై అంబేద్కర్ స్టార్చ్ మీదుగా, హాలియా ప్రధాన రహదారి గుండా ముంధుకు సాగుతూ స్వగ్రామమైన మదారిగూడెంకు చేరుకుంది. మహేష్ పార్థివ దేహానికి జులై 26న అస్సాంలో ఆర్మీ అధికారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి జులై 26న అస్సాంని డిబ్రూఘర్ జిల్లా నుండి మధ్యాహ్నం 2:30 విమానం ద్వారా ప్రారంభమై సాయంత్రం:8:00కు శంషాబాద్ ఎయిర్ పోర్టు కు చేరుకోవడం జరిగింది. అక్కడి నుండి సికింద్రాబాద్ తిరుమలగిరిలోగల ఆర్మీ హస్పిటల్‌లో మార్చురీలో పెట్టడం జరిగింది. నేడు జులై 27 ఉదయం 6:30 ని:లకు సికింద్రాబాద్ నుండి ప్రారంభమై 9:00లకు హాలియాకు మహేష్ పార్థివ దేహం చేరుకుంది. ఆర్మీ జవాన్ మహేష్ భార్గవ దేహానికి నివాళులర్పించేందుకు అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు యువకులు మహేష్ అమరహై అంటూ నినాదాలు చేశారు. పార్ధవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు పొందూరు జయవీర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నోముల భగత్, సిఐ జనార్దన్ గౌడ్, ఎస్ఐ సతీష్ రెడ్డి, ఐడి పార్టీ శ్రావణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, ఆర్మీ జవాన్ పై ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.





# బడ్జెట్ కేటాయింపులో బీసీలకు అన్యాయం

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ



నల్గొండ జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,91,159 లక్షల కోట్ల బడ్జెట్లో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 9200 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని, బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు కనీసం 40 వేల కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు న్యాయం చేయాలని ఇప్పటికే శాసనసభ పార్లమెంటు కార్పోరేషన్ల చైర్మన్ తదితర విషయాల్లో బీసీలకు ఇచ్చిన సీట్లు చాలా తక్కువ అని క నీసం బడ్జెట్లోనైనా బీసీలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. స్వతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తిగావస్తున్నప్పటికీ బీసీలకు తమ వాటా ప్రకారం సీట్లు గాని బడ్జెట్లో కేటాయింపులు గాని లేవని వారు రాజకీయంగా ఆర్థికంగా బలపడే విధంగా ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించండి

## జులకంటి రంగారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తికి, మూసీ ఆధునీకరణకు తగిన నిధులు కేటాయించాలని, సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం ప్రతినిధిబృందం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా డిరడి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేసి క్షామ, ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల్కైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు జి.వో. 107 తేది 11.6.2015న విడుదల చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, యస్. వీరయ్య, జి. నాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి లతో కూడిన బృందం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎ. రేవంత్‌రెడ్డి గారికి వినతిపత్రాన్ని శాసనసభ ప్రాంగణంలో అందచేశారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడ్ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41 వేల ఎకరాల ఆయకట్టును స్థిరికరించారని, దాని కింద కొన్ని నిధులు మంజూరు చేసి సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టిరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని, కానీ గత ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించలేదని తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని, దీంతో ఈప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదని ముఖ్యమంత్రి గారికి సిపిఎం ప్రతినిధిబృందం తెలియచేసింది. తమ ప్రభుత్వమైనా వెంటనే పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎదుల్లా రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టిఎంసి చొప్పున 60 రోజుల పాటు 30 టిఎంసిలు నీటిని తీసుకునే విధంగా డిపిఆర్‌ను అమోదించాలని, పర్యావరణ అనుమతుల గురించి ప్రభుత్వం వెంటనే లేఖ రాసి త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఉన్న 43 లిఫ్టుల పైపులు దెబ్బతినడం, మోటర్లు మరమ్మతులకు రావడం వల్ల ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఉన్నదని, ఆపరేటర్ల జీతభత్యాలను రైతులు భరించలేక పోతున్నారని, లిఫ్టుల మరమ్మతులు మరియు ఆపరేటర్ల జీతభత్యాలతో పాటు లిఫ్టుల పూర్తి నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 వేల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు 19 సం.రాల క్రితం 1925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పనులు నేటికి 4658 కోట్ల అంచనా వ్యయానికి చేరిందన్నారు. ఇంకా 9.5 కి.మీ. సొరంగం తవ్వాల్సి ఉన్నదని బడ్జెట్‌లో కేటాయించిన రూ.800 కోట్లు సరిపోవని, ఎక్కువ నిధులు ఇచ్చి పూర్తికి కాలపరిమితి నిర్ణయించి, పర్యవేక్షణ కమిటీని వేయాలని కోరారు. 2.20 టిఎంసిల నీటి సామార్ధ్యం కలిగిన పెండ్లిపాకల ప్రాజెక్టు పనులు కూడా పూర్తిగా నిలిచిపోయినాయని, దీని కింద 950 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాల్సి వున్నదని తెలిపారు. పెండ్లిపాకల ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించవలసిందిగా కోరుచున్నాము. 1963లో 4.6 టిఎంసిల నీటి సామర్ధ్యంతో మూసీ ప్రాజెక్టును నల్లగొండలో నిర్మించారని, కానీ దాంట్లో ఇసుక చేరడంతో క్రమంగా నీటి సామర్ధ్యం తగ్గుతుందని చెప్పారు. మూసీ ఆయకట్టు పరిధిలోని కుడి, ఎడమ కాలువలు శిధిలము కావడం, షట్టర్లు లేకపోవడంతో ల్కెనింగ్ చేయకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు చేరటం లేదని చెప్పారు. మూసీలోకి వచ్చే నీరు కాలుష్యంతో ఉండటం వలన అవి తాగిన ప్రజలు, పశువులు, చివరికి పండిరచిన పంటలలో కూడా కాలుష్యం చేరడం వలన ఆనారోగ్యానికి గురౌతున్నామని ప్రజల్లో ఆందోళన వున్నదని. కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం, మూసీని ఆధునీకరించి సుందరీకరణ చేస్తే ఆది పర్యాటక కేంద్రంగా అభివృద్ధి నిధులు కేటాయించగలరని కోరుచున్నాము. పై సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని సిపిఎం ప్రతినిధి బంద సభ్యులు ప్రకటన విడుదల చేశారు.

# జవాన్ మహేష్ మృతికి సిపిఎం సంతాపం : సిపిఎం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నవజవాన్ ఈరటి మహేష్ మృతికి సిపిఎం సంతాపం. అస్సాం రాష్ట్రం ఆర్మీలో పనిచేస్తున్న జవాన్ ఈరటి మహేష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణమునకు సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వీరి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఒక ప్రకటనలో ఆయన కోరారు. మహేష్ మరణం వారి కుటుంబ సభ్యులతో పాటు దేశానికి కూడా తీరనిలోటని అన్నారు.

# మరియా నికేతన్ పాఠశాలలో ఘనంగా హరితహారం కార్యక్రమం

## మానవ మనుగడకు మొక్కే ఒక జీవనాధారం




చండూర్ మేజర్ న్యూస్ః మానవుని మనుగడకు, జీవ కోటికి మొక్కలు ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ తమ విధిగా మొక్క నాటాలని తెలియపరుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ స్థానిక మరియా నికేతన స్కూల్‌లో శనివారం రోజున హరిత హారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ బాల శౌరిముత్తు, హాజరు అయి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణం, జీవన విధానం మెరుగవుతుందని, భవిష్యత్ తరాలకు జీవ మనుగడకు ఎంతో అవసరమని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం అనందరం ఉందని, చెట్లను నరకడం మానేసి మొక్కలు నాటడం మొదలు పెట్టాలని వారు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన మాట్లాడుతూ ఈ మొక్కలను నాటడం పిల్లలకు అలవర్చడంతో వారిలో ఒక క్రమశిక్షణ, మంచి అలవాటుగా ఏర్పడుతుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమైందని వారు తెలిపారు. ఈ హరితహారం మొక్కలు నాటడంతో సిస్టర్ జసింత, సిస్టర్ హస్పిన, ఉపాధ్యాయ బృందం అందరూ విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత లోపించింది

## శివ సాయి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హెచ్ఎస్ఎన్‌జిఎస్ వెరీ నైస్ సెంటర్ నల్లగొండ ప్రత్యేక వైద్య పథకంలో ఉద్యోగ నియామకంలో పారదర్శకత లోపించింది. 2017-18 సంవత్సరంలో నియామకాలకు ఎంజీఆర్ ఎంటర్ప్రైజెస్ అండ్ మేన్ పవర్ నోటిఫికేషన్ జారి చేసింది. అట్టి నోటిఫికేషన్లో నేను ఫార్మసిస్ట్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోగా నిరుద్ జాబితాలో నాకు మూడవ పేరు వచ్చింది. మూడు ఫార్మసిస్ట్ పోస్టులు ఉన్నను నాకు ఉద్యోగం దక్కలేదు. వెంటనే అప్పటి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ను కలవగా రోస్టర్ (క్యాస్ట్) విధానం పరిగణలోకి తీసుకొని ఉద్యోగ నియామకాలు చేపట్టామని చెప్పారు. రోస్టర్ విధానంలో నియామకాలు చేపట్టినందున ఏ కారణం చేతనైనా ఫార్మసిస్ట్ పోస్టు ఖాళీ అయితే తదుపరి నీకు ఇస్తామని చెప్పారు. 2021వ సంవత్సరంలో వెల్నెస్ సెంటర్లోని ఫార్మసీ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురులో బొప్పాయి మౌనిక అనే ఉద్యోగి రిజైన్ చేసింది. వెంటనే అప్పటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కలవగా విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు. నేను ప్రశాంత్ జీవన్‌ను కలిసిన కొద్ది రోజుల్లోనే ఆ పోస్టుకు అసలు దరఖాస్తు చేసుకొని, కొత్త నోటిఫికేషన్ ఇవ్వకుండా పీ రేణుక అనే మహిళకు ఫార్మసిస్టు ఉద్యోగం ఇచ్చారు. వెంటనే ఈ విషయమై కలెక్టర్కు ఫిర్యాదు చేయగా ప్రశాంత్ జీవన్ పాటిల్ విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు. తదుపరి 10 రోజుల తర్వాత ప్రశాంత్ జీవన్ గారిని కలువగా వెంటనే వస్తే ఎలా కొద్ది రోజులు వెయిట్ చేయాలని ఆ తదుపరి స్పందించలేదు. ఇప్పుడు మరల ఫార్మసీ విభాగంలో ఒక పోస్ట్ ఖాళీ అయినది అట్టి పోస్ట్ కు మెరిట్ లిస్టులో మూడవ స్థానంలో ఉన్న నేను పూర్తి అర్హుడను. 197 2024న ఇప్పటి కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలువగా డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తికి రాశారు. తదుపరి డిఎంహెచ్వో ని నేను కలువగా విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు. అసలు వెల్నెస్ సెంటర్లో ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలు కాలేదు దానికి విచారణ జరిపిస్తామన్న కలెక్టర్ డీఎంహెచ్ఓ ఏ స్థాయిలో విచారణ జరిపిస్తారో తెలియాల్సి ఉంది. అసలు ఫార్మసిస్ట్ పి రేణుకను ఏ ప్రతిపాదికన మీద ఏ ఔషోర్సింగ్ ఏజెన్సీ ఉద్యోగానికి ఎంపిక చేసిందో తెలియాల్సి ఉంది. ఇప్పుడు ఖాళీ అయిన ఫార్మసిస్టు పోస్టుకు మెరిట్ జాబితాలో మూడో స్థానంలో ఉన్నను ఉద్యోగం దక్కని నాకు ఈ సారి అవకాశం కల్పించాలని ఇప్పటి కలెక్టర్ ను డిఎంహెచ్వోను కోరాను.

# మొక్కలను నాటి సమాజంలో పర్యావరణాన్ని కాపాడుదాం

## ఎంపీడీవో సంతోష్ కుమార్



చివ్వెంల మేజర్ న్యూస్ః మొక్కలను నాటి సమాజంలో పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో గార్డెన్ ప్లాంటేషన్ పూల మొక్కలు, హెర్బన్ సంబంధించిన మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పిహెచ్‌ఎస్ హెడ్‌మాస్టర్ ఏపీవో నాగయ్య, ఈసీ జ్యోతి, కార్యదర్శి రజిని, టిఎ విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణీ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్



చివ్వెంల మేజర్ న్యూస్ః శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశం మందిరం నందు పెండింగ్ దర ణీ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లకు సూచించారు. రెండు వారాలలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కోర్టు కేసులు, లోకాయుక్త కేసులలో ఉన్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ లత, ఆర్డీవోలు సూర్యానారాయణ, శ్రీనివాసులు, వేణుమాధవ్ రావు, శ్యాం సుందర్ రెడ్డి, ఆంజనేయులు, సంఘమిత్ర, హేమామాలి, తహసిల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని పేద పిల్లలకు ఎస్ఎస్‌వై చేయూత

కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః రిషి సంస్కృతి విద్యా కేంద్రం బెంగ ళూరు(ఎస్ఎస్‌వై కొండమల్లేపల్లి) సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మేమున్నామంటూ చేయుతగా నిలబడ్డారు. ఇటీవల తల్లిదండ్రులు చనిపోయిన దోమల పర్వతమ్మ పావని, వెంకటమ్మలకు మూడు నెలల సరిపడా నిత్యవసర సరుకులు, 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని వెంకటమ్మకు ఒక సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌వై టీచర్స్ మాట్లాడుతూ ఇలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థికంగా బలంగా, స్థిరంగా, మంచి మనస్సు ఉన్నవారు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, గాయత్రి పరివార్ వింజమూరి చంద్రమౌళి, సత్యనారాయణ, జగదీష్, అలుగుల సాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రింగ్ సామాను దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్

## 1,50,000 విలువచేసే సెంట్రిగ్ సామాను స్వాధీనం చేసుకున్న పోలీసులు



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలో సీఐ ధనుంజన ఆధ్వర్యంలో ఎస్ఐ రామ్మూర్తి వారి సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ వైపు నుంచి సెంట్రిగ్ బాక్సులతో కూడిన ఆటో ట్రాలీ అతివేగంగా వస్తుండగా పోలీసులు అనుమానంతో అపడానికి ప్రయత్నం చేయగా ఆటో డ్రైవర్ వడ్తియా చిన్ను అను వ్యక్తి సింగరేణికాలనీ సైదాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆ వ్యక్తి సెంట్రింగ్ సామాను చోరి చేసి తప్పించుకోవడానికి ప్రయత్నం చేయడంతో ఎస్సై రామ్మూర్తి, సిబ్బందితో వెంబడించి పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వేలిముద్రలను సరిచూడగా అతను గతంలో అలవాటుపడిన నేరస్తుడిగా గుర్తించి విచారించగా అతని వద్ద నుండి సుమారుగా 1,50,000 విలువ చేసే సెంట్రింగ్ సామాను, ఆటో ట్రాలీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడంతో పాటు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఇట్టి కేసును చేధించిన సీఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి హెడ్ కానిస్టేబుల్ జగన్, కానిస్టేబుల్స్ రాము, భాస్కర్, హేమ నాయక్, హోంగార్డు మల్లికార్జున్‌లను డిఎస్పీ దేవరకొండ గిరిబాబు అభినందించారు.

# కృషి విద్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన

## పాల్గొన్న ఎస్సై పరమేష్



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి కృషి విద్యాలయం నందు కృషి ఫౌండేషన్, కోదాడ రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పరమేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను తీసుకోవడం వలన ఊపిరి తిత్తులు, గొంతు క్యాన్సర్, కాలేయం, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులు వస్తాయని తెలిపారు. దీని వలన శరీరం మొత్తం నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు వీటికి ఆకర్షితులు కాకుండా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, డయల్ 100కి సమాచారం ఇవ్వాలన్నారు. లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డిబేటింగ్ నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి ఫౌండేషన్ సభ్యులు మందా రవి, దామెర్ల అంజి, కృషి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ పెట్రోల్ బంకులలో అధికారుల తనిఖీలు





మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః శనివారం మిర్యాలగూడ పెట్రోలు బంకులలో అధికారులు తనిఖీలు చేపట్టారు. అడిషినల్ కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలో 5 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. అధికారులు పెట్రోల్ బంకుల్లో లైసెన్సు, పెట్రోల్ రీడింగ్, బంకులలో కనీస అవసరాలు ఉన్నాయా లేదా అనేది తనిఖీలు చేపడుతున్నారు. బంకులలో ఏది లేకుండా ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామని అధికారులు తెలిపారు.

# మూగజీవాన్ని కాపాడి మానవత్వం చూపిన రిపోర్టర్



నాగారం మేజర్ న్యూస్ః గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలై పత్తిచేనులో పడి ఉన్న మూగ జీవం నక్కను శనివారం ఉదయం గుర్తించిన స్థానిక రిపోర్టర్ వంగూరి అంజి మానవత్వంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి వారు వచ్చే వరకు దానిని కాపాడి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మురళి వాచ్ ఆఫీసర్ వెంకన్నకు నక్కను అప్పజెప్పారు. అనంతరం మూగజీవాన్ని సూర్యాపేటకు తరలించి శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్స్ వీరన్న, ఎల్లయ్య శేఖర్ తదితరులు ఉన్నారు.

# వృక్షాలే జీవకోటికి ఆధారం

## ఎంపీడీవో దార శ్రీనివాస్

నాగారం మేజర్ న్యూస్ః ప్రతి ఒక్కరు మొక్కల్ని విరివిగా పెంచాలని నాగారం మండలం ఎంపీడీవో దార శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ వనమహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కల్ని నాటడంతో పాటు సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి బొమ్మగాని హర్షవర్దన్, యాదగిరి, వినోద, కవిత, శోభారాణి, సరళ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ఆరోగ్య సర్వే



నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపాలిటీలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలో భాగంగా శనివారం ఇంటింటిక తిరిగి జ్వరాల సర్వే చేపట్టారు. మొత్తం మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను అంగన్వాడీ వర్కర్లు, సీఆర్పీలు జ్వర సర్వే బృందాలుగా ఏర్పడి వార్డులలో సర్వే నిర్వహించారు. వీరందరిని వార్డ్ ఆఫీసర్ పర్యావేక్షిస్తారు. ప్రతి బృందం రోజుకు కనీసం 50 గృహాలను కవర్ చేయడానికి పనిచేస్తుందని వార్ ఆఫీసర్ నిరంజన్ తెలిపారు. గుర్తించబడిన జ్వర సంబంధిత కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపబడతాయని, సంక్లిష్టమైన కేసులను తదుపరి మూల్యంకణ కోసం తెలంగాణ వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలోని ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ రాజేశ్వరి, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సకురా సైన్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



నిడమనూర్ మేజర్ న్యూస్ః సకురా సైన్స్ రాష్ట్రస్థాయి పోటీలకు నిడమనూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపికఅయింది. 2024 నవంబర్ 10 నుండి 16వ తేది వరకు జపాన్‌లో జరుగబోయే శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో డైట్ కళాశాల అవరణ లో నిర్వహించిన పోటీ పరీక్షలో ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపీసీ విద్యార్థిని చెన్నబోయిన సంధ్య, ఐతబోయిన మేఘనలు జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ప్రథమ స్థానం సాధించిన చెన్నబోయిన సంధ్య ఈనెల 30న హైదరాబాదులోని సెర్ట్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది హైదరాబాద్‌లో జరిగే పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. వారిలో మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థులను నవంబర్ 10 నుండి 16 వరకు జపాన్‌లో నిర్వహించనున్న సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చెన్నబోయిన సంధ్యను పాఠశాల ప్రిన్సిపల్‌లో గిశెట్టి రంజిత, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులకు ఆదరణ



అనంతగిరి, మేజర్ న్యూస్ : అంకిత భావంతో పని చేసే ఉద్యోగులఖు అన్ని వేళలా ఆదరణ ఉంటుందని పిఏసిఎస్ ఛైర్మన నెల్లూరి ఉషారాణి అన్నారు. శనివారం మండలంలోని గోండ్రియాలలో సుధీర్ఘ కాలం పని చేసి పదోన్నతులపై,బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు యం.డి హామీద్,మల్లి కార్జున్ రావు,రావెళ్ళ శ్రీనివాసరావులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన సభ లో ఆమె మాట్లాడారు.పాఠశాల లో విద్యాభి వృద్దికి చేసిన కృషి ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నెల్లురి లీలావతి బాబురావు,పిఏసిఎస్ డైరక్టర్,మాజీ ఎంపిటీసీ మాగి యాకోబు,ప్రధానోపాధ్యాయులు ఎన్ సుధాకర్ రావు,ఉపాధ్యాయులు నాంచారయ్య,బాబు,సైదులు ఉన్నారు.

సూర్య



# ఘనంగా మదార్ 4వ వర్ధంతి వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల మాజీ సర్పంచ్ మదార్ 4వ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కాశగొని హేమలత వెంకటయ్య, కాశగోని వరలక్ష్మి యాదయ్య, కుటుంబ సభ్యులు, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ విజయ్, బాధపెల్లి నిరంజన్, ఆగుతోట నరసింహ, గడ్డం శేఖర్, బీరెల్లి మహేందర్, జి.వెంకటయ్య, అయిలగోని రాజీవ్, జి.సోమయ్య,గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమంలో పలువురు వక్తలు.



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని, రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, ఇరుకుళ్ల ఫౌండేషన్ అధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు,యాద. సుధాకర్, పుల్లకాండం సాంబశివరావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామారావు, జగనీ ప్రసాద్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ముస్లిం మైనారిటీ, మరియు అఖిలపక్ష నాయకులు బాజాన్



ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్న శనివారంఘనంగా నిర్వహించారు. గాంధీ పార్క్‌లో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణం మైనార్టీ సెల్ అధ్యక్షులు జానీ అలీ భాయ్, జహీర్ భాయ్, నజీర్, జానీ బాబా, దాదావళి, మహమూద్, మునీర్, ముస్తఫా,రఫీ, ఉద్దండు ఎండి మజహర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల యూనియన్లకు, రాజకీయ పార్టీలకు అతీతమని, ఏ యూనియన్‌లో ఉన్న అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి జర్నలిస్ట్‌కు సభ్యత్వం ఇస్తామని, హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం, శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది అని జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణ త్రివేణి కాలేజ్‌లో నిర్వహించిన జర్నలిస్టుల కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏర్పాడిన నూతన హౌసింగ్ సొసైటీ కోదాడ జర్నలిస్టులదే అని చెప్పారు. జర్నలిజం వృత్తిని నమ్ముకొని అనేక పేద జర్నలిస్టులు ఇళ్లస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, తప్పనిసరిగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం జర్నలిస్టుల చిరకాల కల అయినా ఇండ్ల స్థలాల మంజూరుకై ముందడుగు వేస్తుందని, ఆ దిశగా సొసైటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పడిశాల రఘు, కార్యదర్శి శ్రీనివాస రావు, హరికిషన్ రావు, డైరెక్టర్లు కోట రాంబాబు, మల్లికార్జున రావు, కుడుముల సైదులు, మరికంటి లక్ష్మణ్, షేక్ నజీర్, తంగళ్ళపల్లి లక్ష్మణ్, శ్రీకాంత్, గోపాల్, సైదులు, శీను, గోపి, నరేష్, సురేష్, లింగయ్య, మల్లయ్య వెంకట నారాయణ, శేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : వాసవి వనిత క్లబ్ కోదాడ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను జిల్లా 104 ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్ కోదాడలో జరిగిన సమావేశంలో సమీక్షించారు. కోదాడ వాసవి వనిత క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం వనిత క్లబ్ కోదాడ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల నేతృత్వంలో నిర్దేశించిన కార్యక్రమాలు అన్నింటిలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేయటం జరిగింది. అదేవిధంగా అధ్యక్షురాలు మంజుల పుట్టిన రోజు సందర్భంగా ముకుందాపురంలో గల ఇందిరా వృధాశ్రమముని సందర్శించి అక్కడ వున్న వృద్ధులకు, అనాధలకు అన్నదానం మహిళలకు చీరలు పంపిణి చేయటం చేశారు. అనంతరం ఆజాద్‌నగర్‌లో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, కంపాస్ బాక్సులు, నోట్ పుస్తకాలు, పళ్ళు పంపిణీతో పాటు ఉత్తమ్ పద్మావతినగర్‌లో వున్న మునిసిపల్ అర్బన్ పార్క్‌లో పూల మొక్కలు, పండ్లమొక్కలు నాటారు. అనంతరం స్ఫూర్తి కిట్టి, వాసవి వనిత క్లబ్ వారు ఒక పేద విద్యార్థికి చదువు నిమిత్తం 5,102 రూపాయలు నగదు సహాయం చేసి బీద విద్యార్థిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కార్యదర్శి వెంపటి నాగలక్ష్మి, కోశాధికారి వంగవీటి సుజాత, జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా కార్యదర్శి పబ్బతి వేణుమాధవ్, జిల్లా కోశాధికారి కలకోట లక్ష్మయ్య, ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి, ఐపీసీలు పబ్బా గీత, శ్రీనివాసరావు, చల్లా విజయశేకర్ తదితరులు పాల్గొన్నారు.



## మన సంస్కృతి సాంప్రదాయాలను

# విద్యార్థులకు విద్యార్థి దశలోని తెలియజేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో డీజీఎం లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో శనివారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల విచ్చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు విద్యార్థి దశలోని తెలియజేయడం అభినందన ఏమన్నారు. ముఖ్యంగా బోనాల పండగ యొక్క విశిష్టత ఎంతో గొప్పది అని అన్నారు. విద్యార్థులకు అన్ని మతాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ప్రమీల బోనం ఎత్తుకొని విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు శివసత్తుల, పోతరాజు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుల్లయ్య పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో మహిళల సంక్షేమంపై వివక్ష

## భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన



చింతలపాలెం మేజర్ న్యూస్: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య మండల విస్తృత నిర్మాణ కౌన్సిల సమావేశం భీమిశెట్టి పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన పాల్గొని కౌన్సిల్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మహిళలకు బడ్జెట్లో వివక్ష కనిపిస్తుంది అని ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ మహిళా అయినా మహిళలకు ఏ విధంగా ఉపయోగడపలేదన్నారు. ఆమె పెటిటన బడ్జెట్లో కార్మిక వర్గానికి, మహిళా వర్గానికి కానీ చిన్న పరిశ్రమలకు కూడా న్యాయం జరగని బడ్జెట్ ప్రవేశపెట్టారు కానీ సమాజంలో సగభాగం కలిగిన మహిళలు భాగస్వాములుగా ఉన్నారు కనాఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్థికంగా చైతన్యవంతం చేస్తాము అని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో చె ప్పారు. ప్రచారం చేసి ప్రభుత్వంలోకి, మహిళలకు ఇవ్వవలసిన ప్రాధాన్యత బడ్జెట్లో లేదు, వెనుకబడ్డ తరగతులకు కార్మిక వర్గానికి, సామన్య ప్రజలకు విద వైద్యం మధ్యతరగతి కుటుంబాలకు, ఆర్థిక సంఘం వడ్డీ లేని రుణాలను ఇచ్చి మహిళలకు ఆర్థిక స్థితిగతులను ఏర్పడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు డిమాండ్ చేస్తుంది. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలాగా ఆరు నెలలలో తీర్పు ఇచ్చి బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీస్ డిపార్మెంట్‌ని భారత జాతీయ మహిళా సమాఖ్య డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు ఉపతల కోటమ్మ, మండల కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీ కళావతి, చింతలపాలెం మండల కమిటీ ఉపాధ్యక్షురాలు తేరోజమ్మ లక్ష్మీ, వీరమ్మ, అచ్చమ్మ, బుజ్జమ్మ, రంగమ్మతో పాటుగా సీపీఐ మండల కార్యదర్శి రవి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.


# హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ,వి, వేణుగోపాల్‌ని, జస్టిస్ కే.సుజనాని శనివారం ఉదయం ప్రెసిడెన్షియల్ సూట్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. యాదగిరిగుట్టలో నుతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్, మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, కోర్టు ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా విచ్చేసినసందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్టును ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు ఉన్నారు.

# సాయినాథున్ని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

## ఘన స్వాగతం పలికిన సాయి ట్రస్టు సభ్యులు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని శనివారం కుటుంబ సమేతంగా కలెక్టర్ నారాయణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, ట్రస్ట్ సభ్యులు వారికీ ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్ర పటాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రెండు తెలుగు రాష్టలా ప్రజలు నిత్యం సాయినాథుని దర్శించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. వారి వెంట దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చింతపల్లి ఎమ్మార్వో పి.విజయకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ, ఆలయ కమిటీ సభ్యులు, కుంభం పుల్లారెడ్డి, కొమిరెడ్డి వెంకటయ్య, వూరే కృష్ణయ్య, తడకమల శ్రీనివాస్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ సదానందం తదితరులు ఉన్నారు.

# వైకుంఠ రథ వాహనాన్ని ప్రారంభించిన పీవీ శ్యామ్ సుందర్ రావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో 13వ వార్డు కౌన్సిలర్ జన గాం కవిత, నరసింహ చారి కూతురు కుమారి భావన జ్ఞాపకార్థం రూ6 లక్షల తో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం వాహనాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు శనివారం ప్రారంభించారు. పీవీ మాట్లాడుతూ జనగామ నరసింహ చారి కవిత దంపతులు సేవా కార్యక్రమం చేయ డానికి అభినందించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా మరణించిన వైకుంఠ ధామం వరకు మృతదేహాన్ని తరలించడానికి ఈ వాహనాన్ని ఉపయోగించు కోవచ్చని వారన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతిమ సంస్కారాలు గౌరవంగా సాగాలని చైర్మన్ అన్నారు. అందుకే పట్టణంలో వైకుంఠ ధామాలు ఏర్పాటు చేశామని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ పట్టణంలో అన్ని రకాల వైకుంఠధామల్లో అన్ని రకాల సదుపాయాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని వారన్నారు. కౌన్సిలర్ జనగామ కవిత నరసింహ చారి వారి సొంత నిధులతో వైకుంఠ రథం ఏర్పాటు చేయడం అభినందనీయం. పట్టణ ప్రజలు వైకుంఠ రథాన్ని వినియోగించే విధంగా అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ నరసింహ చారి కుటుంబ సభ్యులు, 13వ వార్డు చెందిన ప్రముఖులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా,పట్టణ నాయకులు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగవైకల్యుడికి న్యాయం చేయండి

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బాధితుడు

## కడారి దశరథ, బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి గ్రామానికి చెందిన కడారి దశరథ తండ్రి వెంకటయ్యకు మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి కింద పడడం జరిగింది. అప్పటినుండి కర్ర సహాయంతోనే నడవ గలడు. ఇతనికి సదరం సర్టిఫికెట్ జారీ చేసే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పూర్తి అంగవైకల్యం ఉన్నప్పటికీ సర్టిఫికెట్ రాలేదు, మళ్లీ సదరం క్యాంపుకు దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకుందామన్న ఆన్లైన్ అప్లికేషన్ తీసుకోవడం లేదు. కావున సంబంధిత అధికా రులకు సూచించి సదరం సర్టిఫికెట్ వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని చింతపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన కలెక్టర్‌కి అభ్యర్థించడం జరిగింది. కలెక్టర్ సోమ వారం కార్యాలయానికి సంబంధించిన పత్రాలు తీసుకో రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో భాజపా మండల అధ్యక్షుడు శివర్ల. రమేష్ యాదవ్, బిజెపి చింతపల్లి బూతు అధ్యక్షులు మోర వెంకటరమణ, జక్కుల. రమేష్, గజ్జె అభినవ్ గౌడ్ గ్రామస్తులు గంట జగదీష్ యాదవ్,సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలి

## - డిఇఓ బొల్లారం భిక్షపతి

## - జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని డిఇఓ బొల్లారం భిక్షపతి పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో వంటశాలను సంద ర్శించి మధ్యాహ్న భోజనం అమలతీరును స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలు, గుడ్లు అందిస్తున్నారా లేదా అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్న పాత్రలను, వంటగదిని, వంట సామాగ్రి విధానాన్ని స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వంట దినుసులను నాణ్యతను పరిశీ లించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం

# సీఎంని కలిసిన మునుగోడు ఎమ్మెల్యే

మునుగోడు, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం శనివారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మునుగోడు ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజ గోపాల్ రెడ్డి చౌటుప్పల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వ నియమాలు, మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని సీఎంకు విన్నవించారు. అన్ని శాఖల డివిజన్ కార్యాలయాలతో పాటు, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యూడీషరీ పొజిషన్లో ఉన్నదని ఈ సందర్భంగా సీఎంకి గుర్తు చేసినారు. వెంటనే స్పందించిన సీఎంలా సెక్రెటరీకి ఫోన్ చేసి పరిశీలించమని ఆదేశించారని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్, జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను, కోశాధికారి పడమటి జైపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ,వట్టి కోటి శేఖర్,ఉప్పల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఈవీ ఛార్జింగ్ హబ్‌ను ప్రారంభించిన గ్లిడా, ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ పబ్లిక్ ఈవీ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లలో ఒకటైన గ్లిడా(గతంలో ఫోర్టమ్ ఛార్జ్,డ్రైవ్ ఇండియా)శనివారం హైదరాబాద్లో 102 ఛార్జింగ్ పాయింట్లతో అతిపెద్ద ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ హబ్ ను ప్రారంభించింది. ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగంగా స్వీకరించడానికి దేశంలో ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కోసమే గ్లీడ ప్రారంభించింది. హైదరాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలోని శంషాబాద్ లో, తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పరిమాణంలో ఉన్న ఛార్జింగ్ హబ్ వినియోగదారులలో కొత్త విశ్వాసాన్ని నింపుతుందని మేం విశ్వసిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించేలా ఇది వారిని ప్రేరేపిస్తుంది. ఇది ఎలక్ట్రిక్ మొబిలిటీ దశాబ్దం, కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, మొత్తం ప్రపంచానికి కూడా. వేగంగా వృాఎద్ధి చెందుతున్న మన దేశానికి సంబంధించి మనకు మాత్రమే ప్రత్యేకమైన వివిధ సవాళ్లను ఎలక్ట్రిక్ వాహనాలు పరిష్కరించగలవు అన్నారు. వాయు నాణ్యతను పెంచడం ద్వారా అంతిమంగా అవి ప్రజలకు సుస్థిరదాయక జీవనాన్ని అందించగలవు. అవగాహన పెంచడంలో,ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడంలో, అవకాశాలను కనుగొనడంలో, భవిష్యత్తు, కేంద్రీకృాఎత మౌలిక సదుపాయాలను నిర్మించడంలో, సుస్థిరదాయక రవాణా దిశలో మన దేశ పరివర్తనకు మద్దతు ఇవ్వడంలో గ్లిడా ప్రయత్నాలు,విజయాలను గుర్తించడం నాకు సంతోషంగా ఉంది అన్నారు. హబ్ ప్రారంభోత్సవం గురించి గ్లిడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అవధేష్ కె. ఝా మాట్లాడుతూ, 102 ఛార్జింగ్ పాయింట్లతో హైదరాబాద్లో మా అతిపెద్ద ఈవీ ఛార్జింగ్ హబ్ను ప్రారంభించడం గ్లిడాకి ఒక ముఖ్యమైన మైలురాయి.హైదరాబాద్ మాకు మా మొదటి ఆవిష్కరణల నగరంగా ఉంది. 2018 జూలై 7న మేం మా మొదటి ఫాస్ట్ పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ని ప్రారంభించాం. అప్పటి నుండి మా ప్రయాణాన్ని పరిశీలిస్తే, తెలంగాణ ప్రభుత్వం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కి, ప్రారంభంలోనే ఈవీ వాహనాలను కొన్నవారికి, హెయిల్ క్యాబ్, ఓహెచ్ఎం మొబిలిటీ వంటి ఈవీ ఫ్లీట్ ఆపరేటర్లు,ఎగ్జికామ్, స్టాటిక్ వంటి మా భాగస్వాములకు వారి నిరంతర నమ్మకం మద్దతు కు గాను మా ధన్యవాదాలు. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను వేగంగా స్వీకరించడాన్ని ప్రోత్సహించే తిరుగులేని, సమర్థవంతమైన ఛార్జింగ్ అనుభవాన్ని అందించడానికి మేం అంకితభావంతో ఉన్నాం అన్నారు. కొత్తగా ప్రారంభించబడిన గ్లిడా ఈవీ ఛార్జింగ్ హబ్, ఎలక్ట్రిక్ మొబిలిటీని అభివృాఎద్ధి చేయడానికి, సుస్థిర రవాణా ను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి గ్లిడాకు గల అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఇటీవల గ్లిడా గురుగ్రామ్లోని డీఎల్ఎఫ్ సైబర్ పార్క్ లో ఆరు శాటిలైట్ ఛార్జింగ్ పాయింట్లతో 200 కెడబ్ల్యూ సూపర్ ఫాస్ట్ కెమ్ పవర్ ఛార్జర్ను ప్రారంభించింది. ఇది డీఎల్ఎఫ్ తో దాని భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది.



## కాప్రా డివిజన్‌లో జోనల్ కమిషనర్ సుడిగాలి పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్ లో జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటిల్ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి లు పర్యటించారు. కాప్రా డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృాఎష్టికి తీసుకువస్తూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని , వాటి పరిష్కార కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి , ఈఈహరిలాల్ , ఏఈ అభిషేక్ ,టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరి రాజు, వివిధ విభాగాల అధికారులు, నాయకులు బైరీ నవీన్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు బంక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-1 పైపులైన్ కు పటాన్ చెరులోని వాల్యూ జోన్ వద్ద వద్ద జంక్షన్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు జులై 30, మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా , జులై 31 బుధవారం ఉదయం 6 గంటల వరకు జరుగుతాయి. కాబట్టి ఈ 24 గంటలు కింద పేర్కొన్నపలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో పూర్తిగా అంతరాయం, మరి కొన్ని ప్రాంతాల్లో లో-ప్రెజర్ తో నీరు సరఫరా జరుగుతుంది.

**అంతరాయం ఏర్పడు ప్రాంతాలు..** . ఓ అండ్ ఎం డివిజన్ 8 - బి హెచ్ ఈ ఎల్ టౌన్ షిప్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియా. 2. ఓ అండ్ ఎం డివిజన్ 15 - పటాన్ చెరు, ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, హఫీజ్ పేట్, డోయెన్స్ కాలనీ, ట్రైనింగ్ సెంటర్. కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు.. నీటిని పొదుపుగా వాడుకోగలరు.

# నేడు ప్రశాంత్‌నగర్‌లో శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ కొండ పోచమ్మ త ల్లి బోనాల ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని శ్రీ కనకదుర్గ దేవాలయం చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవంలో భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# హెపటైటిస్‌సిని అర్థం చేసుకోవడం

## 8 సంవత్సరాలలోపు పిల్లలకు ఎదురయ్యే ప్రమాదాలు, చికిత్సలు

**డాక్టర్ . ప్రశాంత్ బచిన , కన్సల్టెంట్ పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ హెపాటాలజిస్ట్, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బంజారాహిల్స్, హైదరాబాద్**



హైదరాబాద్, మేజర్న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్య, హెపటైటిస్ సి. ఇది చిన్న పిల్లలతో సహా లక్షలాది మందిని ప్రభావితం చేస్తుంది. 8 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పొంచి వుండే ప్రమాదాలు మరియు అందుబాటులో చికిత్సలను గురించి అర్థం చేసుకోవడం తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు అత్యంత కీలకం. ఈ కథనం లో హెపటైటిస్ సి తో ముడిపడివున్న చిక్కులను ,చిన్న పిల్లలపై దాని ప్రభావం , అందుబాటులో ఉన్న చికిత్స అవకాశాలపై వెల్లడించనున్నాము.

**హెపటైటిస్ సి అంటే ఏమిటి?...** హెపటైటిస్ సి అనేది వైరల్ ఇన్ఫెక్షన్,ప్రధానంగా కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది హెపటైటిస్ సి వైరస్ () వల్ల వస్తుంది, తీవ్రమైన మరియు దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు దారితీస్తుంది. వైరస్ సోకిన రక్తంద్వారా వ్యాపిస్తుంది, ఇది రక్త మార్పిడి, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడటం మరియు ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు సోకటం సహా వివిధ మార్గాల ద్వారా సంభవించవచ్చు.

**పిల్లలలో హెపటైటిస్ సి వ్యాప్తి ...** ప్రపంచవ్యాప్తంగా, దాదాపు 35 లక్షల నుండి 5 లక్షల మంది పిల్లలు దీర్ఘకాలిక హెపటైటిస్ సితో జీవిస్తున్నారని అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ () అంచనాల ప్రకారం, భారతదేశంలో, పెద్దలతో పోలిస్తే పిల్లలలో హెపటైటిస్ సి ప్రాబల్యం చాలా తక్కువగా ఉంది, అయినప్పటికీ ఇది ఆందోళన కలిగిస్తుంది. భారతదేశంలో దాదావు 0.09% మంది పిల్లలు హెపటైటిస్ సి బారిన పడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి అవగాహన మరియు ముందస్తు చికిత్స అవసరాన్ని ఇది వెల్లడిస్తుంది.

**పిల్లలలో హెపటైటిస్ సి కారణంగా ఎదురయ్యే ఆరోగ్య ప్రమాదాలు...** హెపటైటిస్ సి ఉన్న పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. కాలేయ వావు కు ఈ వైరస్ కారణమవుతుంది. అది , ఫైబ్రోసిస్, సిర్రోసిస్ మరియు కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. దీనితో పాటుగా , దీర్ఘకాలిక హెపటైటిస్ సి పిల్లల ఎదుగుదల మరియు అభివృాఎద్ధిని ప్రభావితం చేస్తుంది, ఇది ఇతర ఆరోగ్య సమస్యలను సైతం కలిగిస్తుంది. ఈ ప్రమాదాలను తగ్గించడానికి మరియు బాధిత పిల్లలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను నిర్ధారించడానికి ముందస్తు రోగ నిర్ధారణ మరియు చికిత్స అవసరం.

**చిన్న పిల్లలలో హెపటైటిస్ సి నిర్ధారణ..** చిన్న పిల్లలలో హెపటైటిస్ సి నిర్ధారణ సవాలుగా ఉంటుంది. వైరస్ ఉనికిని నిర్ధారించడానికి సాధారణంగా యాంటీబాడీ పరీక్షలు మరియు పరీక్షలను చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ, ప్రసూతి యాంటీ బాడీస్ శిశువులలో 18 నెలల వరకు కొనసాగుతాయి, ఇది తొలిదశ లో రోగ నిర్ధారణను క్లిష్టతరం చేస్తుంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, సకాలంలో జోక్యం మరియు చికిత్స కోసం ముందస్తు పరీక్ష మరియు పర్యవేక్షణ చాలా ముఖ్యమైనవి.

**8 ఏళ్లలోపు పిల్లలకు చికిత్స అవకాశాలు..** పిల్లలలో హెపటైటిస్ సి చికిత్స ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా అభివృాఎద్ధి చెందింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పాన్-జెనోటైపిక్ డైరెక్ట్-యాక్టింగ్ యాంటీవైరల్ (గ్రా )ని సిఫార్సు చేస్తుంది. ఈ మందులు అతి తక్కువ దుష్ప్రభావాలతో వ్యాధి నయం చేయడంలో అధిక విజయ శాతం చూపించాయి. ముందుగానే గుర్తించి చికిత్స అందించటం ద్వారా కాలేయ వ్యాధి యొక్క పురోగతిని నిరోధించవచ్చు మరియు చిన్నారుల జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చు. హెపటైటిస్ సి నయం చేయవచ్చు , మనం గ్రాతో నిర్ణీత సమయ చికిత్సతో 90% ని సాధించవచ్చు.

**నివారణ చర్యలు..** పిల్లలలో హెపటైటిస్ సి కేసులను తగ్గించడంలో తల్లి నుండి బిడ్డకు వైరస్ సంక్రమించడాన్ని నివారించడం ఒక ముఖ్యమైన చర్యగా నిలుస్తుంది. హెపటైటిస్ సి ఉన్న గర్భిణీ స్త్రీలు తగిన వైద్య చికిత్స పొందటం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరుచుకోవడం తో పాటుగా పిల్లలకు సోకటం ను నివారించవచ్చు. అదనంగా, వైరస్ వ్యాప్తిని నిరోధించడంలో అత్యంత కీలకంగా సూదులు పంచుకోవడం నివారించటం మరియు సురక్షితమైన రక్తమార్పిడి పద్ధతులను అనుసరించటం వంటివి నిలుస్తాయి.

**భవిష్యత్తు అవకాశాలు మరియు పరిశోధన...** హెపటైటిస్ సితో జీవించడం పిల్లల తో పాటుగా వారి కుటుంబ సభ్యులకు కూడా సవాలుగా ఉంటుంది. రోగనిర్ధారణ మరియు పరిస్థితిని నిర్వహించడంలో కుటుంబాలకు సహాయం చేయడంలో కౌన్సెలింగ్ మరియు సపోర్ట్ గ్రూప్ లతో సహా మద్దతు వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ వ్యాధి , దాని నిర్వహణ గురించి కుటుంబాలకు అవగాహన కల్పించడం ద్వారా తమ పిల్లలకు మెరుగైన సంరక్షణ అందించడం లో సహాయ పడవచ్చు. వైద్య శాస్త్రంలో కొనసాగుతున్న పరిశోధనలు మరియు పురోగతితో హెపటైటిస్ సి చికిత్స పరంగా భవిష్యత్తు ఆశాజనకంగా ఉంది. కొత్త చికిత్సలు మరియు చికిత్స మార్గదర్శకాలు నిరంతరం అభివృాఎద్ధి చేయబడుతున్నాయి, ఇది చికిత్స పరంగా ఆశను కలిగిస్తోంది. హెపటైటిస్ సిని ఎదుర్కోవడానికి మరియు బాధిత పిల్లల జీవితాలను మెరుగుపరచడానికి నిరంతర పరిశోధన మరియు అవగాహన అవసరం. హెపటైటిస్ సి మరియు చిన్న పిల్లలపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడమనేది సమర్థవంతమైన నిర్వహణ మరియు చికిత్స కోసం చాలా ముఖ్యమైనది. నిరంతర పరిశోధన , అవగాహనతో, మన పిల్లల ఆరోగ్యానికి హెపటైటిస్ సి ముప్పు లేని భవిష్యత్తు కోసం మనం ఆశించవచ్చు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

## కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేశ్



రాజాపేట మేజర్ న్యూస్ః రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పంచాయితీరాజ్‌శాఖ అధికారులతో సమావేశమై కీలకమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పాత రిజర్వేషన్ పద్దతిలో ఎన్నికల నిర్వహణ జరపాలనే తీరును నిరసిస్తూ బీసీ కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం వివిధ కుల సంఘాలు, రాజకీయ పక్షాల నాయకులు శనివారం రాజపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డిలో డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగణన వెంటనే చేపట్టాలని, కులగణన చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నేత మోత్కూపల్లి నవీన్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి నేత ఇప్పల రమేష్, గొల్లపల్లి సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో బోనాల ఉత్సవం



తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్లో శనివారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ పండుగ అయిన బోనాల ఉత్సవాలని పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడంలో పాఠశాలలు ప్రముఖపాత్ర పోషిస్తాయని తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు, సామాజిక స్పృహకు అవసరమవుతాయని దీనిలో భాగంగా మనమందరం మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ పాలు పంచుకోవడం జరిగింది.

# భూనిర్వాసితుల పై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### సీపీఎం

వలిగొండ మేజర్ న్యూస్ః 2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను సీపీఎం నాయకులు, రైతులు అడ్డుకున్నారు. శనివారం సీపీఎం పోరుబాటలో భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నా కార్యక్రమం కొనసాగుతుండగా గౌరెల్లి-భద్రాచలం భూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సీపీఎం నాయకులు, రైతులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ మండల పరిధిలోని గౌరెల్లి-భద్రాచలం, త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో అనేక మంది పేద, చిన్న, సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి ఇచే పరిహారం కేవలం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఇవ్వడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని బహిరంగ మార్కెట్‌లో భూములకు ఉన్న విలువను ఆధారంగా మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, చీర్క శ్రీశైలం రెడ్డి కలకూరి రామచందర్ సీపీఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, వాకిటి వెంకట్‌రెడ్డి, బుగ్గ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# కార్డియో పల్మనరీ రీససిటేషన్‌తో చనిపోయిన వ్యక్తికి పునర్జన్మ

### డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



అనంతగిరి,మేజర్‌న్యూస్:కార్డియో పల్మనరీ రీససిటేషన్ తో చని పోయిన వ్యక్తి కి పునర్జన్మ అని త్రిపురవరం ప్రాథమిక కేంద్రం వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం ఆరోగ్య కేంద్రం లో సిపిఆర్ అవగాహన దినోత్సవం సంధర్బంగా పునర్జన్మ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. రీససిటేషన్ అనేది కృత్రిమ శ్వాసలను ఇవ్వడం,ఛాతిని నొక్కడం తద్వారా గుండె శరీరం లోని మిగిలిన భాగాలకు రక్తాన్ని పంపు చేస్తుందని ఇది అతని గుండె ఊపిరి తిత్తులు ఆగి పోయిన తర్వాత ఒక వ్యక్తిని సజీవంగా ఉంచడానికి సహాయ పడుతుందన్నారు. ఈ సంధర్బంగా సిపిఆర్ పద్దతులు వివరించారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్స్ రత్న మేరి,ఫార్మసిస్టు శైలజ ,టెక్నీషియన్‌మహేష్,సూపర్ వైజర్ వెంకట్ నర్సమ్మ,ఆరోగ్య కార్యకర్త ఇందిర,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన విస్తృత ఎమ్మార్పీఎస్ ప్రచారం

## రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియెజకవర్గ ఇన్చార్జిబాణాల అబ్రహం

నడిగూడెం, మేజర్ న్యూస్ : అగస్టు 9న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ఎమ్మార్పీఎస్ ధర్నాని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి నియెజకవర్గం ఇంచార్జ్ బాణాల అబ్రహం మాదిగ అన్నారు. శనివారం మండలంలోని నడిగూడెం, బృందావనపురం, వేణు గోపాలపురం, చెన్నకేశవపురం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాదిగలు సమగ్ర అభివృద్ధి చెందిలంటే గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే చేపట్టాలన్నారు. ప్రతిపక్షంలో వంద రోజుల్లో చేస్తానని చెప్పి 10 సంవత్సరాల పూర్తి అయినా వర్గీకరణ చెయ్యకపోవడం విడ్డూరకరం అన్నారు. ఎన్నికలకు ముందు అదిగో చేస్తాం, ఇదిగో చేస్తామని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారు గురవయ్య మాదిగ , శ్రీను మాదిగ వినోద్ మాదిగ వీరబాబు మాదిగ, వినోద్ మాదిగ వీరబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

***నూతన తాసిల్దారుగా సరిత బాధ్యతలు స్వీకరణ***

నడిగూడెం, మేజర్ న్యూస్ మండల తాసిల్దార్‌గా విసరితా బాధ్యతలు స్వీకరించారు. మండలంలో తాసిల్దార్ పనిచేస్తున్న హేమమాలిని జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లగా నాగర్ కర్నూల్ జిల్లాలో తాసిల్దారుగా పనిచేస్తున్న వి. సరితా ఇక్కడకి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?


విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం.

# బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని మయూరి హెూటల్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్ అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఎమ్మెల్యేలను కొనుగోలులో ఉన్నటువంటి శ్రద్ధ ప్రజా పాలనలో లేకపోవడం శోచనీయం అది తక్కువ కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నటువంటి ప్రభుత్వం ఏదైనా ఉన్నది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే దాంతోపాటు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలా సన్నద్ధం కావాలనే విషయం పైన కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ సెల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను చందర్ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్ గౌడ్, బోడ రాధా, బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగురాజు రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బూడిద నవీన్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డు సుజాత, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్, తాళ్ల భాస్కర్ రెడ్డి, బెలిజ అశోక్, జవహర్, బొమ్మగాని రాజమణి, నల్ల వాసుదేవరెడ్డి, దొమ్మాట ప్రభాకర్ ఆవుల సత్తయ్య, లంకలపల్లి శ్రీనివాస్, గోపాల ప్రవీణ్, దొమ్మాట నరేష్, బోడ సురేష్, బొజ్జ శివ, కుమార్, దొమ్మాట బాలు, సుధాగాని శివ, శివరాత్రి వంశీ, గాదె వంశీ, పబ్బాల మహేష్, కాదు నూరి నవీన్, కర్రే శ్యామ్, వంగ శ్రీకాంత్, కాలేరు విజయ్ పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో హైకోర్టు న్యాయమూర్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట యందు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభము సంధర్భముగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్, జస్టిస్ టీ.వినోద్ కుమార్, జస్టిస్ కే. లక్ష్మణ్, జస్టిస్ కే.సుజనతో పాటు పలువురు. ఆలయ ముఖ మండపంలో వేద ఆశీర్వచనంతో పాటుదర్శనం తదుపరి ఆలయ ఈవో భాస్కర్ రావు,స్వామి వారి లడ్డు ప్రసాదంతో నారసింహుని చిత్రపఠం అంద చేశారు.ప్రధాన ఆలయము తో పాటుగా శివాల యము పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొన్నారు. తదనంతరము మాడవీదులు పరిసర ప్రాంతములు భక్తుల సౌకర్యార్థము ఇటివల ఏర్పాటు ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన భారీఎల్.ఈ.డి స్క్రీన్, సాంస్కృతిక కార్యక్రమముల నిమిత్తము ఏర్పాటు చేయబడిన మండపము మొదలగు వాటిని తిలకించి సంతృప్తి వ్యక్తము చేసారు.

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మొదటి శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్

# కోర్టును ప్రారంభించిన జడ్జి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సకాలంలో కేసుల పరిష్కారంతో పాటు అట్టడుగు స్థాయి వారికి కూడా న్యాయం సత్వరమే అందేలా కోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతున్నట్లు రాష్ట్ర హైకోర్టు జడ్జి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఇ.వి. వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన ముఖ్య అతిథిగా యాదగిరిగుట్టలో నూతన జూనియర్ సివిల్ జడ్జి, మొదటి శ్రేణి జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.వినోద్ కుమార్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీమతి కె.సుజన, హైకోర్టు రిజిస్ట్రార్ మధుసూదన్ రావు హాజరైనారు. కోర్టు ఆవర ణలో హైకోర్టు న్యాయమూర్తులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ సత్వర న్యాయంతో పాటు కేసులు వేగంగా పరిష్కరించడం కోసం న్యాయస్థానాలను క్రొత్తగా ఏర్పాటు చేస్తూ తదనుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని, అందులో భాగంగా యాదగిరిగుట్టలో నూతన కోర్టు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. కోర్టు శాశ్వత భవనం కోసం స్థలం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో మార్పు వస్తుందని, వేగంగా మారుతున్న కాలంలో సోదరభావంతో మెలగడం ముఖ్యమని అన్నారు. అందరి సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. జస్టిస్ టి.వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను తగ్గించడానికి అందరి సహకారం ముఖ్యమని, సివిల్, క్రిమినల్ దీర్ఘకాలిక కేసులు త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట, రాజపేట మండలాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి గాను యాదగిరిగుట్టలో నూతనంగా కోర్టు ప్రారంభించుకుంటున్నామని, యాదగిరిగుట్ట కోర్టు పరిధికి చెందిన 1989 కేసుల బదిలీ జరిగిందని, ఇందులో 1154 సివిల్, 835 క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి గాను ఈ కోర్టుకు త్వరగా ఒక న్యాయమూర్తి నియామక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కేసులను సకాలంలో పరిష్కరించే బాధ్యత మనపై ఉందని, పెండింగ్ కేసులు తగ్గించేలా అందరూ సహకరించాలని తెలిపారు. పేదవారికి న్యాయం అందుబాటులో ఉండేలా, వారికి న్యాయ వ్యవస్థ మీద నమ్మకం పెరిగేలా చేయడం, గ్రామీణ ప్రాంతాలలోని వారికి న్యాయం అందేలా చూడడం అందరి బాధ్యత అని అన్నారు. జస్టిస్ కె.సుజన మాట్లాడుతూ కేసుల పరిష్కారం ఇంకా సులభతరం చేయడం కోసం ప్రాచుర్యం కలిగిన యాదగిరిగుట్టలో కోర్టు ప్రారంభం కావడం సంతోషించదగిన విషయమని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు మాట్లాడుతూ కోర్టు ఏర్పాటులో గౌరవ ఉన్నత న్యాయస్థానం త్వరితగతిన చర్యలు తీసుకొని తగిన సూచనలు ఇచ్చిన దానిపై నూతన కోర్టు ఏర్పాటుచేయటం జరిగిందని, కేసుల భారం ఆలేరు కోర్టుపై తగ్గి కేసుల సత్వర పరిష్కారానికి దోహద పడుతుందని తెలిపారు. యాదాద్రి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడ్ల స్వామి మాట్లాడుతూ.. యాదాద్రిలో మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటు కోసం కృషి చేసినట్లు, దీనికై ఉన్నత న్యాయస్థానం తక్షణ చర్యలు తీసుకున్నట్లు, ఈ కార్యక్రమములో న్యాయవాదుల అందరి కృషి ఉన్నదని తెలిపారు. అనంతరం న్యాయమూర్తులను వివిధ బార్ అసోసియేషన్స్ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి, నూతన యాదాద్రి కోర్టు ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సుమలత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, యాదాద్రి న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీహరి, న్యాయవాదులు, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు యం.ఎ.మజీద్, భువనగిరి అధ్యక్షులు బి.హరినాథ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు.

# కార్పొరేట్ వర్గాలకు వరాలు పేదలకు బారాలు

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు వరాలను ఇస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మండల కార్యదర్శులు ప్రజా సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు రాయితీలు ఇస్తూ పేదలకు మాత్రం విద్య, వైద్యము మరియు ఎరువుల సబ్సిడీలు కోతలు విధిస్తూన్నారని ఆయన మండి పడ్డారు.వికసిత్ భారత్ అనే నినాదం ఒక వైపు ఇస్తూ మరొకవైపు విద్య, ఆరోగ్యము సాంఘిక సంక్షేమం ఎరువుల సబ్సిడీ ఉపాధి హామీని బడ్జెట్లో కోతలు విధిస్తూ దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషించే విధంగా బిజెపి పార్టీ పరిపాలన సాగిస్తూన్నదన్నారు. నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు గాని రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టుకు గాని ఎలాంటి నిధులు ఇవ్వకుండా పక్షపాత వైఖరి అవలంబిస్తున్నదనీ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రుణమాఫీని రేషన్ కార్డు ప్రామాణికంగా, పాసుబుక్ ఉన్న రైతులందరికీ కూడా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మునుగోడు నియోజకవర్గం సాగు, తాగు నిరందంచే దిండి ఎత్తిపోతల పథకానికి పూర్తి చేయాలని కోరారు. భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీని గ్రామీణ స్థాయి నుండి కార్మిక రైతు పునాదిగా పార్టీగా నిర్మించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపిటిసి బి.గాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.రామలింగయ్య, జి.రామచంద్రన్, టి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు చాపల శీను, నలపరాజు సతీష్, భిక్షం రెడ్డి, సూదనవైనా రమేష్, బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

